www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 10 డిసెంబర్ 2025
5
చిత్తూరు

నేడు స్వర్ణాంధ్ర- వికసిత్ భారత్

చైర్మన్ లంకా దినకర్ జిల్లా పర్యటన

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: బుధవారం 20 సూత్రాల కార్యక్రమాల అమలు (స్వర్ణాంధ్ర- వికసిత్ భారత్) చైర్మన్ లంకా దినకర్ చిత్తూరు పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 9వ తేదీ విజయవాడ నుండి రైల్లో బయలుదేరి 10వ తేదీ ఉదయం చిత్తూరు ఆర్ అండ్ బి అతిథి గృహంకు చేరుకుంటారు. కొంత సమయం విశ్రాంతి తీసుకుని చిత్తూరు కలెక్టరేట్లోని ప్రత్యేక సమావేశం మందిరంలో ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జిల్లాలో ఆరోగ్య, విద్య, అమృత స్కీం, జలజీవన్ మిషన్, పీఎం సూర్యఘర్, కేంద్ర పథకాల అమలు, పలు అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు పత్రిక సమావేశం నిర్వహిస్తారనిపై కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

వంద రోజుల ప్రణాళిక.. మొదలు..

- పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి
- వెనుకబడిన వారిని ముందుకు తేవడమే లక్ష్యం

ప్రజాశక్తి, పూతలపట్టు

విద్యార్థి జీవితంలో మైలురాయి వంటి పదో తరగతిలో ఉత్తీర్ణతతో పాటు భవిష్యత్తుకు పునాది వేసేలా బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ రూపొందించిన 100 రోజుల ప్రణాళిక గత శనివారం నుంచి మొదలయ్యింది. విద్యార్థులు వారి స్థాయిని గ్రేట్లుగా విభజించారు సి, డి గేట్లలో ఉన్న వారిని స్థాయి 1 (రైసింగ్ స్టార్స్) ఏ,బి గ్రేడ్లలో ఉన్న వారిని స్థాయి 2 (సైనింగ్ స్టార్స్)గా విభజించారు. ఆ స్థాయిని బట్టి ప్రశ్నలనిధి తయారు చేశారు. వీటి లిప్ (లెర్నింగ్ ఎక్సలెన్స్) ఆంధ్ర ప్రదేశ్‌లో పొందుపరిచారు. వీటిని ఉపాధ్యాయులు డౌన్లోడ్ చేసుకోవాలి. ఈ ప్రశ్నల నిధి కేవలం ప్రశ్నల సంకల్పనంగా కాకుండా ప్రతి విద్యార్థి వారి స్థాయికి అనుగుణంగా ప్రణాళిక బద్ధంగా చదువుకోవడానికి వీలుగా అవగాహన, అభ్యాస సాధనంగా రూపొందించారు.

దినచర్యగా ప్రారంభం..

ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే పదవ తరగతి విద్యార్థులకు పాఠాలు పూర్తి చేశారు. ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటలకు విద్యార్థుల పాఠశాల దినచర్య మొదలవుతుంది. మధ్యాహ్నం 4గంటల వరకు ప్రణాళికలో ఇచ్చిన విధంగా సబ్జెక్టులు బోధిస్తున్నారు. ఏ రోజు ఏం చెప్పాలి అనేది ప్రణాళికలో స్పష్టంగా ఉంది.

నైపుణ్యాల ఆధారంగా..

పరీక్షలను బట్టి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకునే అవకాశం ఉంటుంది. ఇలా నూరు రోజులపాటు ఉంటుంది. దీనివల్ల పదో తరగతి పరీక్షలు రాసే వారంతా ఉత్తీర్ణత సాధించే అవకాశం మెరుగవుతుందని విద్యాశాఖ అధికారులు అంటున్నారు. ఆదివారం రెండో శనివారం కూడా తరగతులు నిర్వహించనున్నారు. సెలవు రోజుల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు తరగతులు ఉంటాయి. భోజనం కూడా ఏర్పాటు చేస్తున్నారు.

మండలంలో....

పూతలపట్టు మండల పరిధిలో ఈమారు పది పరీక్షలకు ఐదు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో 404 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి పరీక్షలకు హాజరు కాగా.. మరో 208 మంది ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 10 పరీక్షల్లో రాయనున్నారు. మార్చి నెలలో ఈ పరీక్షలు మొదలుకానున్నాయి.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి: ఎంఈఓ

గంగాధర నెల్లూరు: మండలంలోని కాలేపల్లి జడ్పీ హైస్కూల్‌ను ఎంఈవో ఆంజనేయులు శెట్టి మంగళవారం తనిఖీ చేశారు. 2026న జరగబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం కోసం అన్ని పాఠశాలలలో వందరోజుల ప్రణాళిక అమలవుతోందని తెలిపారు. ఈ ప్రణాళికలో భాగంగా మంగళవారం మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయుల శెట్టి కాలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పదవ తరగతి పిల్లలకు నిర్వహిస్తున్న స్లిప్ టెస్ట్ విధానాన్ని పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో
ముగ్గురు మృతి

- మరో ముగ్గురికి తీవ్రగాయాలు
- మృతుల్లో ఇద్దరు తిరుచానూరు అమ్మవారి ఆలయ పోటు కార్మికులు
- ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ తుషార్ డూడి

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

ప్రజాశక్తి- విజయపురం (నగరి)

చిత్తూరు జిల్లా, నగరి మండలం వీకేఆర్‌పురం సమీపంలోని జాతీయ రహదారిపై రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయ పోటులో పనిచేసే సంతానం (39), శంకర్ సుబ్రమణి (50), చెన్నై మేడంబాక్కంకు చెందిన ప్రైవేటు ఉద్యోగి అరుణ్‌కుమార్ (40) మృతిచెందారు. తమిళ్‌సెల్వి (36), మదన్ (40), యశ్వంత్ (11) అనేవారికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు వివారలు ఇలా ఉన్నాయి. తిరుచానూరు ఎస్‌వీపీ కాలనీలో నివాసముంటున్న సంతానం, శంకర్ సుబ్రమణి పద్మావతి అమ్మవారి ఆలయ పోటులో కార్మికులుగా పనిచేస్తున్నారు. ప్రతి మంగళవారం ఇద్దరూ కలిసి కారులో తిరుత్తణికి వెళ్లి సుబ్రమణ్య స్వామిని దర్శించుకొని వస్తుంటారు. ఇలా వారు తిరుత్తణికి కారులో బయలుదేరగా చెన్నైకి చెందిన అరుణ్‌కుమార్ కుటుంబ సభ్యులతో పాటు తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి కారులో బయలుదేరారు. ఈ రెండుకార్లు వీకేఆర్ పురం వద్ద ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నగరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులకు ఏరియా ఆస్పత్రిలో ప్రాథమిక వైద్యచికిత్స అందించి మెరుగైన వైద్యసేవల నిమిత్తం చెన్నై తాంబరంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఈ రోడ్డు ప్రమాదం అతివేగమే ప్రధాన కారణమని డిఎస్పి సయ్యద్ మహమ్మద్ అజిత్ తెలిపారు. ప్రధాన జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనుల్లో ఇలా జరుగుతుందని వాహనదారులు కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పక ధరించాలని, మోటార్ సైకిల్లో ప్రయాణించే వాళ్ళు ఇద్దరు హెల్మెట్ పెట్టుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదం జరగకుండా బార్ గేట్లు, రేడియం స్టిక్కర్లు, సూచిక బోర్డు వంటి సౌకర్యం కల్పిస్తామని డీఎస్పి తెలిపారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

నగరి అర్బన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వీకేఆర్‌పురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాద స్థలాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పరిశీలించారు. ప్రమాదం జరిగిన విధానాన్ని ఆరా తీశారు. పోలీసు అధికారులకు ముున్ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని, అవసరమైన రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని సూచనలు చేశారు. అనంతరం నగరి అర్బన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సమీక్షించారు. పోలీస్ స్టేషన్, పరిసర ప్రాంతాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్ వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో నగరి సబ్ డివిజన్ డీఎస్పీ సయ్యద్ మొహమ్మద్ అజీజ్, నగరి అర్బన్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రావు, సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడు సంతానం, మృతుడు శంకర్‌సుబ్రమణి, మృతుడు అరుణ్‌కుమార్

జిల్లా విద్యాశాఖాధికారిగా రాజేంద్ర ప్రసాద్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారిగా కే.రాజేంద్రప్రసాద్ నియమితులయ్యారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని బుక్కపట్నం డైట్ కళాశాల సీనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న రాజేంద్రప్రసాద్ ప్రభుత్వం చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత చిత్తూరు జిల్లా డీఈవో వరలక్ష్మి చిత్తూరు డైట్ ప్రిన్సిపాల్‌గా బదిలీ కానున్నారు.

ఉద్యోగావకాశాలపై అవగాహన కల్పించాలి

పీడీతో మాట్లాడుతున్న ప్రేమ్ కుమార్

ప్రజాశక్తి -కుప్పం: కుప్పం ప్రాంతంలో ఏర్పాటు అవుతున్న వివిధ పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలపై అవగాహన కార్యక్రమాలు చేపడితే నిరుద్యోగ యువతకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రేమ్‌కుమార్ కడ పీడీ వికాస్ మర్మత్‌ను కోరారు. సీఎం చంద్రబాబు చొరవతో కుప్పం ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు పారిశ్రామిక వేత్తలు పెద్దసంఖ్యలో తరలివస్తున్నారని ఇదే సమయంలో ఇక్కడ ఉద్యోగ అవకాశాలపై నిరుద్యోగ యువతకు మరింత అవగాహన కల్పించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. అదేవిధంగా కుప్పంలో ఇదివరకే ఉన్న ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ పార్క్ నందు డ్రైనేజీ, లైటింగ్, గ్రీనరీ, ఆర్చ్ ఏర్పాటుపై పీడీతో చర్చించినట్లు ఆయన తెలిపారు.

రూ.4.70కోట్లతో ఆఫీసర్స్ గెస్ట్ హౌస్

భూమిపూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

ప్రజాశక్తి -గుడుపల్లి: సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గానికి వచ్చే అధికారుల వసతుల నిమిత్తం ఆఫీసర్స్ గెస్ట్‌హౌస్ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.4.70 కోట్లను మంజూరు చేసింది. గుడిపల్లి మండలం గుత్తార్లపల్లి సమీపంలో నిర్మించబోయే ఆఫీసర్స్ గెస్ట్ హౌస్‌కు మంగళవారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌చైర్మన్ మునిగత్నం, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారామ్ పూజా కార్యక్రమాలు నిర్వహించి నిర్మాణ పనులు ప్రారంభించారు. కుప్పం నియోజకవర్గంలో రాష్ట్రానికి ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతున్నారని, ఇక్కడికి వచ్చే అధికారుల కోసం ప్రత్యేకంగా ఆఫీసర్ గెస్ట్ హౌస్ నిర్మాణం కోసం రూ.4.70 కోట్లు మంజూరు చేయగా గెస్ట్ హౌస్ నిర్మాణ పనులను పూజా కార్యక్రమాలు నిర్వహించే ప్రారంభించినట్లు ఎమ్మెల్సీ తెలిపారు. మండల అధ్యక్షుడు రాజగోపాల్, కాణిపాకం బోర్డు మెంబర్ నరేష్, కడ అడ్వైజర్ కమిటీ సభ్యుడు రామచంద్ర, ఏరియా హాస్పిటల్ వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, నాను, జ్యోతీశ్వర్ పాల్గొన్నారు.

నేడు ఉచిత డయాబెటిస్ ఫుట్ చెకప్

ప్రజాశక్తి -కుప్పం: మహావీర్ జైన్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ బుధవారం కుప్పం ఉచిత డయాబెటిస్ ఫుట్ చెకప్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు కడ కార్యాలయం సిబ్బంది తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఫుట్ చెకప్ క్యాంపు నిర్వహించనున్నారు. రక్తంలో చక్కెర స్థాయి పరీక్ష, బిపి, సెన్సిటోమీటర్ ఉపయోగించి నరాల పరీక్ష, రక్త పరీక్ష బాగుందో లేదో తెలుసుకోవడానికి ఫుట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కుప్పం పరిధిలోని ప్రజలు పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహించినా
క్రిమినల్ చర్యలు తీసుకుంటాం : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహించినా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పిసి అండ్ పిఎన్‌డిటి చట్టం కింద జిల్లాస్థాయి బహుళ సభ్యుల అప్రూవింగ్ అథారిటీ, సలహాలపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వాసుపత్రులలో ఎక్కువ శాతం కాన్పులు జరగాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా ప్రోత్సహించినా చట్టరీత్యా నేరమని అటువంటి సెంటర్లను సీజ్ చేయాలన్నారు. అలాగే సమాజంలో స్త్రీ, పురుషులు ఇరువురు సమానమేనని, నిజానికి పురుషుడి కంటే స్త్రీ ఏ విషయంలోను తక్కువ కాదని తెలిపారు. అన్ని రంగాల్లోనూ స్త్రీలు మగవారితో సమానంగా ముందుకు సాగుతున్నారన్నారు. పుట్టబోయేది ఆడ శిశువు అని తెలియగానే కొన్ని సందర్భాల్లో గర్భస్రావానికి సిద్ధ పడుతున్నారని ఇది చాలా బాధాకరం అని, ఇటువంటి సంఘటనలు రూపు మాపడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లింగ ఎంపిక నిషేధ చట్టం తీసుకు వచ్చి కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో డెకాయ్ ఆపరేషన్లు పటిష్టంగా అమలు పరిచి, జిల్లాలో స్త్రీ నిష్పత్తిని గణనీయంగా పెంచుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రవేటు 78 స్కానింగు సెంటర్లలో ఎప్పటికప్పుడు అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి పూర్తిస్థాయిలో నివేదికలను అందించాలన్నారు. అలాగే రిజిస్టర్లు, రికార్డులు, ఓపెన్ నిర్వహణ తాలూకా రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, కంప్యూటర్ డేటాను కూడా పరిశీలన చేయాలన్నారు. ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నా సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. అటువంటి స్కానింగు సెంటర్ల పై అధికారుల బృందంతో వెళ్ళి విచారణ చేసి రుజువైతే ఆయా స్కానింగు సెంటర్లను సీజ్ చేసి, జరిమానా వేసి జైలు శిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా గర్భిణీలకు సుఖప్రసవాల జరగాలన్నారు. ఆర్‌ఎంపి డాక్టర్లు చట్ట నిబంధనల ప్రకారం గుర్తింపు లేకుంటే వాటిని మూసి వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రోగ్రాం అధికారులను నియమించి అబాషన్స్ కేసులు అన్నింటిని వెరిఫై చేసి వాటికి గల కారణాలను నివేదిక ద్వారా తెలపాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీలు వైద్య సిబ్బందితో కలసి పిహెచ్‌సి పరిధిలో జరిగే అబార్షన్‌పై నివేదిక సమర్పించాలన్నారు. డిఎంహెచ్ఓడాక్టర్ డిటి సుధారాణి, డాక్టర్లు వెంకట ప్రసాద్, హనుమంతరావు, ప్రవీణ్, అనిల్ కుమార్, అనూష, లత, ఉషశ్రీ, ఇంద్రాణి, మహేష్ సిఐ, రామకృష్ణ పబ్లిక్ ప్రాసిక్యూటర్, శేషాద్రి పాల్గొన్నారు.

అనధికార లే అవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లు ఉండవు

ఎల్ఆర్ఎస్ స్కీం దరఖాస్తు చేసుకోండి : పికెఎం ఉడా ఛైర్మన్

ప్రజాశక్తి- పుంగనూరు

పుంగనూరు మున్సిపాలిటీ పరిధిలో క్రమబద్ధీకరణ చేసుకొని, అనధికార లే అవుట్ ప్లాట్లు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు నిషేధిస్తున్నట్లు పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బి.ఆర్ సురేష్‌బాబు చెప్పారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉడా పరిధిలో వేసేటువంటి లేఅవుట్లు అన్నింటికీ అనుమతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ స్కీం, బిపిఎస్ (బిల్డింగ్ ప్రివిలైజేషన్ స్కీమ్) ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే దీంతోపాటు అపరాధ రుసుం 50శాతం (10వేలు) చెల్లించవలసి ఉంటుందన్నారు. 23 జనవరి 2026 దరఖాస్తు చేసుకున్న వాటికి మాత్రమే 14శాతం చెల్లించాల్సిన దానిలో ఏడు శాతం మినహాయింపు ఉంటుందని ఆఏడు శాతం చెల్లించినట్లయితే మిగిలిన రుసుం మినహాయింపు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అనధికార లే అవుట్ల స్థలాలు భవిష్యత్తులో ఏ విధమైన భవననిర్మాణ అనుమతులు ఇవ్వరని, అలా కాదు నిర్మాణాలు మొదలు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుని వాటిని కూ ల్చడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం 28 జూలై 2025 ముందు వేసిన అనధికార లే అవుట్లు ప్రభుత్వం విధించిన గడువులోపు 7శాతం ఓపెన్ స్పేస్ ఖరీదు చెల్లించి క్రమబద్ధీకరించుకొనుటకు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కావున ఈఅవకాశాన్ని మున్సిపల్ పరిధిలో ఉన్న ప్లాట్ల యజమానుదారులు, ప్లాన్ కన్నా మించి భవన నిర్మాణాలు చేపట్టిన వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని చెప్పారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, డీఈ మహేష్, టిపిఎస్ జగదీష్, టిడిపి నాయకులు సివిరెడ్డి, మాధవ రెడ్డి, గిరి, సయ్యద్ సుహేల్ బాష, సద్దాం పాల్గొన్నారు.

అనధికార లేఔట్లు గుర్తించాం..

పలమనేరు, కుప్పం, మదనపల్లి అర్బన్ డెవలప్మెంట్ పరిధిలో అనధికార లేఅవుట్లను ఇప్పటికే గుర్తించి నోటీసులు ఇవ్వడం జరిగిందని అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ మధు తెలిపారు. కుప్పం 12, గుడుపల్లి 14, పెద్దపంజాణి 1, పలమనేరు 4, మదనపల్లి 20, పుంగనూరు 24 అనధికార లే అవుట్లు గుర్తించినట్లు చెప్పారు. వీటన్నింటికీ నోటీసులు జారీ చేశామన్నారు. గడువులోపు అందరూ ఎల్ఆర్ఎస్ స్కీమ్ ద్వారా క్రమబద్ధీకరించుకుంటారని అన్నారు. పుంగనూరు మున్సిపాలిటీలో 24 లేఔట్లకు ఇప్పటికే 12 లేఔట్లకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నారని టౌన్ ప్లానింగ్ అధికారి జగదీష్ తెలిపారు. మిగిలిన వాటిని కూడా త్వరలో ప్లాట్లు క్రమబద్ధీకరణ చేసుకోనున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు

జనవరి 1 నుంచి పార్కింగ్ ఫీజు లేదు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని, ఇటీవల వచ్చిన ఫిర్యాదులు, ప్రజలు, ప్రజాసంఘాల నుంచి వచ్చిన సలహాలను తీసుకొని మరింత మెరుగైన సౌకర్యాలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వంతో, అపోలో యజమాన్యంతో చర్చిస్తామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. మంగళవారం చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆవరణంలో జిల్లా ఔషధ నియంత్రణ అధికారి వారి కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం విర్చువల్ విధానంలో జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా పలు కార్యాలయాలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించగా చిత్తూరులో ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాకే చిత్తూరు ప్రధాన ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలను అందుబాటులో తెచ్చామని, మరిన్ని సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తామన్నారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో విలేజ్ క్లినిక్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధునికరణ, నూతన నిర్మాణాల కోసం ఇటీవల మంత్రిని కలిసి విన్నవించగా రూ.3.84 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. జిల్లా విభజన తర్వాత చిత్తూరులో జిల్లా ఔషధ నియంత్రణ అధికారి వారి కాలయం ప్రారంభం కావడం వల్ల మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రజల కోరిక మేరకు జనవరి 1 నుండి ఆసుపత్రిలో పార్కింగ్ ఫీజును రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఆస్పత్రికి వచ్చి వెళ్లేందుకు ప్రస్తుతం ఒకే గేట్ అందుబాటులో ఉందని, త్వరలో మరో రెండు గేట్లను ప్రారంభిస్తామన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీసభ్యులు తరచూ ఆసుపత్రిలో తనిఖీలు నిర్వహించి, రోగుల సమస్యలు గుర్తించి పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా రోగులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్.అముద, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ సంధ్యారాణి, డీసీహెచ్ డి.పద్మాంజలి దేవి, డ్రగ్ ఇన్స్పెక్టర్ కీర్తి, మెడికల్ సూపరింటెండెంట్ ఉషశ్రీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు జి.సురేష్, అరుణ, రమేష్, విజయకుమార్, సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్ పాల్గొన్నారు.

యానాది కాలనీలో పర్యటించిన కలెక్టర్

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మండలంలోని బండ్లదొడ్డి గ్రామంలోని యానాది కాలనీని మంగలశారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు. డివిజన్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో చేపట్టాల్సిన మరమ్మతులను చేయాలన్నారు. ఈసందర్భంగా కలెక్టర్‌తో కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో వీధిలైట్లు, మురుగునీటి కాలువలు, తాగునీరు వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని, ఇల్లు లేనివారికి ఇళ్లస్థలాలు కేటాయించి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. స్పందించిన కలెక్టర్ యానాదులకు ప్రభుత్వ అందిస్తున్న పథకాలను గురించి వివరించి, అర్హత ఉన్నవారికి ప్రభుత్వ పథకాలు అదేవిధంగా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. టేకుమంద రహదారికి మరమ్మతులకు అనుమతులు మంజూరు చేయనున్నట్టు తెలిపారు. అనంతరం కీరమంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన భోజనం పెట్టాలని అన్నారు. అలాగే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాలలో క్రీడా మైదానానికి స్థలం కేటాయించాలని ప్రధానోపాధ్యాయులు తెలుపగా స్పందించిన కలెక్టర్ ప్రతిపాదన సిద్ధం చేసి పంపాలన్నారు. తహశీల్దార్ షబ్బీర్ బాష, ఎంఈవో నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్, టీడీపీ మండల అధ్యక్షులు ధరణి ప్రసాద్‌నాయుడు, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, మునస్వామి, అన్బు, మూర్తి, కుప్పయ్య, పాల్గొన్నారు.

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు
టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి
ఆర్డీవో ఆఫీసు ఎదుట యుటిఎఫ్ ధర్నా


ఆర్‌డివో ఆఫీసు ఎదుట ధర్నా చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ మంగళవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవీ.రమణ, జిల్లా అధ్యక్షులు సోమశేఖర్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.మణిగండన్ మాట్లాడుతూ టెట్ పై సుప్రీం కోర్టు తీర్పు ప్రాస్పెక్టివ్‌గా కాకుండా రేట్రాస్పెక్టివ్‌గా వర్తించే విధంగా ఉందని, 2011కు ముందు రిక్రూట్ అయిన వారికి కూడా వర్తిస్తున్న కారణంగా రాష్ట్రంలో దాదాపు లక్షమంది ఉపాధ్యాయులు టెట్ పరీక్ష పాస్ కావలసి వస్తుందని, దీనిపట్ల ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని చేసిన యుటిఎఫ్ తెలిపిన మేరకు విద్యాశాఖ మంత్రి కూడా రాష్ట్రప్రభుత్వం తరపున రివ్యూ పిటిషన్ వేయనున్నట్లు ప్రకటించారు కానీ ప్రభుత్వం తరపున రివ్యూ పిటిషన్ దాఖలు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ వేగవంతం చేయాలని, సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఆర్డీవో శ్రీనివాసులుకి వినతిపత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. జిల్లా సహాధ్యక్షులు రెడ్డప్ప నాయుడు, జిల్లా గౌరవ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్పీ బాషా, జిల్లా కార్యదర్శులు ఏకాంబరం, పార్థసారథి, సరిత, పంటపల్లి సురేష్, గణేష్ కుమార్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సర్దార్, సురేష్ బాబు, దేవరాజులు, బాపూజీ మునికృష్ణ, భానుప్రకాష్, వాసుదేవ పెళ్ళై, సారథి, రవీంద్ర, లీలావతి, శ్రీదేవి, రమేష్ నాయక్, బాలయ్య, వెంకటరత్నం, ఎల్.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరులో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పరిశీలించారు. మంగళవారం పలమనేరు రోడ్డులో దర్గాసర్కిల్ నుంచి ఇరువారం వరకు జరుగుతున్న విస్తరణ పనులను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. కణ్ణన్ కళాశాల వద్ద జరుగుతున్న ప్రహరీ నిర్మాణ పనులను పరిశీలించి పనుల్లో నాణ్యత ఉండాలన్నారు. ఇరువారం ఆంజనేయ స్వామి ఆలయం ఎదురుగా జరుగుతున్న విస్తరణ పనులను పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్.అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలను లబ్ధిదారులకు కేటాయించాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బిసి, ముస్లిం మైనార్టీలకు గతంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం లబ్ధిదారుల వద్ద డిపాజిట్ తీసుకొని సంవత్సరాలు గడుస్తున్నా గృహాలు కేటాయించకపోవడం దారుణమని సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న లబ్ధిదారులకు టిడ్కో గృహాలను కేటాయించకపోగా బ్యాంకు అధికారులు మాత్రం లబ్ధిదారులను డబ్బులు చెల్లించండి అని వేధించడం, నోటీస్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని అన్నారు. వెంటనే గృహాలను లబ్ధిదారులకు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో టిడ్కో గృహాల లబ్ధిదారులను సమీకరించి పోరాటం చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈసమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి విసి.గోపీనాథ్, నాయకులు కె.మణి, దాసరి చంద్ర, కె.విజయ గౌరీ, ఏ.జమీలాబి, బి.కుమారి పాల్గొన్నారు.

బలిజ భవనంకు 2.46 ఎకరాలు

ప్రజాశక్తి -కుప్పం: కుప్పంలో బలిజ భవనం కోసం ప్రభుత్వం పలార్లపల్లి రెవెన్యూ పరిధిలో 2.46 ఎకరాలను కేటాయిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. ఇప్పటికే బలిజ భవన ప్రహరీ గోడ నిర్మాణం కోసం రూ.30లక్షలు మంజూరు చేయగా ప్రహరీ గోడ నిర్మాణ పనులు జరుగుతోంది. 2018లోనే బలిజ భవనిర్మాణం కోసం అప్పటి టిడిపి ప్రభుత్వం భూమిని కేటాయించినా ఉత్తర్వులు జారీ చేయలేదు, ఈనేపథ్యంలో 2.46 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బలిజ భవనం కోసం సీఎం చంద్రబాబు 2.46 ఎకరాల భూమిని కేటాయించడం పట్ల బలిజ సంఘం నేత మంజునాథ్, స్థానిక అడ్వైజరీ కమిటీ సభ్యురాలు సుగుణమ్మ హర్షం వ్యక్తం చేశారు. బలిజ భవన్‌కు భూమిని కేటాయించాలని ఎమ్మెల్సీ కంచర శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు ద్వారా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళితే 2.46 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. త్వరలోనే సీఎం చేతుల మీదుగా బలిజ భవన్ నిర్మాణంకు భూమిపూజ చేస్తామని పేర్కొన్నారు.

నేడు గణిత అష్టావధానం

ప్రజాశక్తి- యాదమరి: గణిత అష్టావధానంను గణిత అష్టావధాని అరుణ్ శివప్రసాద్ ఈనెల 10వ తేదీ బుధవారం కాశిరాళ్ల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు ఎపి.లలిత మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో విశిష్ట అతిధులు, ముఖ్య అతిథులు, గణిత మేధావులు విచ్చేస్తున్నారని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు అందరూ ఆహ్వానితులే అని అన్నారు. గణిత ఉపాధ్యాయులు కె.కనకాచారి మాట్లాడుతూ ఎనిమిది మంది గణిత మేధావులను పృచ్ఛకులుగా వ్యవహరిస్తారని తెలిపారు. అలాగే తిరుపతి, బంగారు పాళ్యం, యాదమరి మండలాల్లోని వారు విచ్చేసి కఠినతరమైన ప్రశ్నలు వేస్తే, వారికి అతి తక్కువ సమయంలో జవాబులు చెప్పగల ఘనుడు అరుణ్ శివప్రసాద్ అన్నారు. ఇలాంటి కార్యక్రమం మండలంలో ఇదే మొదటిదని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వికలాంగ పింఛన్ అందేలా చర్యలు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నివసిస్తున్న వెంకటేష్ (60) పరిస్థితిపై రాష్ట్ర వికలాంగ జేఏసీ నాయకులు స్పందించారు. పోలియో ప్రభావంతో రెండుకాళ్లు పనిచేయకపోవడంతో పాటు ఆయనకు రెండు కళ్ళు కూడా లేవని వైద్యుల ధ్రువీకరణ పత్రంలో నమోదైంది. అయితే పూర్తిస్థాయి వికలాంగత్వం ఉన్నప్పటికీ ఇంకా సరైన పెన్షన్ లభించకపోవడంతో ఆయన తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్రస్థాయి వికలాంగ జేఏసీ నాయకులు చంద్రశేఖర్, మురళిలు మంగళవారం వెంకటేష్‌ను స్వయంగా కలిసి ఆయన పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయనకు రావలసిన రూ.15,000ల వికలాంగ పెన్షన్ అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం వారు మండల అభివృద్ధి కార్యాలయానికి వెళ్లి ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డిని కలిసి, వెంకటేష్ పెన్షన్ మంజూరుకు సంబంధించి అర్జీని సమర్పించారు.

శ్రీవారి ట్రస్టులకు రూ.కోటి విరాళం

ప్రజాశక్తి -తిరుమల: తిరుమల శ్రీవారి ట్రస్టులకు చెన్నై ఈ రోడ్‌కు చెందిన సౌమ్య కోటి రూపాయలు చెక్కులను టిటిడి అదనపు ఈఓ వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ విరాళాలు నిత్యాన్నప్రసాదం ట్రస్ట్ 50లక్షలు, ప్రాణదానం ట్రస్టుకు 50లక్షలు వేరు...వేరుగా చెక్కులను దాతలు ఇచ్చారు. తిరుపతి టిడిపి నేతలు కోడూరుబాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

ముగిసిన టీచ్ టూల్ అబ్జర్వర్ శిక్షణా తరగతులు

సోమలలో..

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమ, మంగళవారాలలో రెండు రోజులపాటు నిర్వహించిన టీచ్ టూల్ అబ్జర్వర్ శిక్షణా కార్యక్రమం ముగిసింది. ఎంఈఓలు విజయకుమారి, శివ రత్నమ్మ శిక్షణా తరగతులను పరిశీలించి శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులకు పలు సూచనలు అందజేశారు. ఏబిసి గ్రేడ్ల క్రమంలో చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులను ఏ గ్రేడ్ స్థాయికి తీసుకువచ్చేందుకు అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు శిక్షణా తరగతులు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. రిసోర్స్ పర్సన్ తెలియజేసిన అంశాలను ఉపాధ్యాయులు తరగతి గదులలో విద్యార్థుల పట్ల శ్రద్ధగా అమలు చేయాలని వారు కోరారు.

బంగారుపాళ్యం: తరగతిగది ఉన్నత శిఖరాలకు మార్గదర్శకం మండల విద్యాశాఖ అధికారి రమేష్ బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టీచ్ టూల్ అబ్జర్వర్ శిక్షణా కార్యక్రమం ముగిసింది. ఎంఈవో మాట్లాడుతూ పాఠశాల గదిలో నేర్చుకున్న విద్యాబోధన ఉన్నత శిఖరాల అధిరోహించేందుకు ఉపయోగపడుతుందన్నారు. అధునాతన పద్ధతిలో విద్యను బోధించడం వలన విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకను వెలికి తీయగలుగుతామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర, గిరిరాజు, చంద్రిక, లక్ష్మీపతి, మోహన్‌రెడ్డి, బాబు, బాలాజీ సీఆర్పీలు సుశీల, ప్రేమలత పాల్గొన్నారు.

పలమనేరు: మండలంలోని ఉన్నతపాఠశాల, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సిఆర్ఎంటిలకు నిర్వహించిన బోధన ప్రక్రియ పరిశీలన శిక్షణా కార్యక్రమం మంగళారం రెండో రోజు ముగిసింది. మండల విద్యాశాఖ అధికారులు లీలారాణి మాట్లాడుతూ విద్యార్థుల విద్యాస్థాయిని, ప్రగతిని ప్రత్యేక ఫార్మేట్ ద్వారా పరిశీలించాలని, వారి విద్యాస్థాయిని పెంపొందించడానికి బోధనాభ్యసన ప్రక్రియలో మార్పులు తీసుకురావాలన్నారు. ఎంఈఓ 2 బాలసుందరం, రిసోర్స్ పర్సన్స్ సుబ్రహ్మణ్యం, వెంకటరమణ పాల్గొన్నారు.

వాషింగ్ మిషన్ బహుమతి

బహుమతి అందిస్తున్న మేనేజర్ చౌడప్ప

ప్రజాశక్తి - పుంగనూరు: ముత్తూట్ ఫిన్ కార్ప్‌లో బంగారు రుణాలు తీసుకున్న వినియోగదారులకు కార్యాలయంలో లక్కీ డ్రా నిర్వహించినట్లు బ్రాంచ్ మేనేజర్ ఆర్.చౌడప్ప తెలిపారు. నవంబర్ 8 నుండి డిసెంబర్ 8వ తేదీ వరకు బంగారు రుణాలు తీసుకున్న కస్టమర్ల పేర్లు ముత్తూట్ ఫిన్ కార్ప్ కంపెనీ లక్కీ డ్రా నిర్వహించినట్లు తెలిపారు. ఈ లక్కీ డ్రాలో గెలుపొందిన రామసముద్రం మండలం కురిజల గ్రామానికి చెందిన బుజ్జిగాళ్ల కళ్యాణ్ కుమార్‌కు ఏరియా మేనేజర్ నాగరాజు, పుంగనూరు బ్రాంచ్ మేనేజర్ వాషింగ్ మిషన్ బహుమతిగా అందచేశారు. కంపెనీ సిబ్బంది రాజేంద్ర, ప్రసన్నకుమార్, పృధ్విరాజ్, షేక్ తస్మియా పాల్గొన్నారు.

ఆరోపణలు అవాస్తవం: సిరికల్చర్ ఏడీ

ప్రజాశక్తి- పలమనేరు: చిత్తూరు జిల్లా పలమనేరులో సిల్క్ ఫారం వద్ద సోమవారం సాయంత్రం పట్టు రైతులు తమ అన్యాయం జరిగిందంటూ ఆరోపణలు చేస్తూ రోడ్డుపై నిరసన చేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ సందర్భంగా సిరికల్చర్ ఏడి సరోజ మాట్లాడుతూ పట్టుగూళ్ల మార్కెట్లో ఆన్లైన్ ద్వారానే కొనుగోళ్లు జరుగుతాయని, కానీ పట్టు రైతులు ఆరోపించినట్లు సిండికేట్ అనేది ఎక్కడా లేదని ఆమె స్పష్టం చేశారు. డీలర్లు, అధికారులకు ఎటువంటి లాలూచీ లేదని పేర్కొన్నారు. పట్టు రైతులు ఆరోపణలు చేస్తున్నారని, ఆ ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదని ఆమె స్పష్టం చేశారు.

గోవిందరాజులు మృతికి నివాళి

ప్రజాశక్తి- కార్వేటినగరం: మండల పరిధిలోని కొల్లాగుంట ఏఎడబ్ల్యూ గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు గోవిందరాజులు కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. సమాచారం అందుకున్న మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి గ్రామానికి వెళ్లి గోవిందరాజులు మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని ఓదార్చారు. వారి వెంట మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి, మాజీ సర్పంచ్ మునికృష్ణ, శోభన్ బాబు, నాయకులు ఉన్నారు.

నేటి నుంచి జాతర వేడుకలు

ప్రజాశక్తి- కార్వేటినగరం: కార్వేటినగరంలోని శ్రీబంగారమ్మ కార్తీక మాసం నాలుగవ మంగళవారం భక్తులకు చందనం అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి పట్టువస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ కార్తీక మాసం 5వ మంగళవారం నిర్వహించే బంగారమ్మ జాతరను పురస్కరించుకుని 9వ తేదీ మంగళవారం రాత్రి జాతర చాటింపు వేయడం జరిగిందన్నారు. జాతర వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

13న ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు జిల్లా ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ ఎన్నికలు ఈనెల 13న చిత్తూరు ఎన్జీవో హోంలో నిర్వహించబడునని జిల్లా అధ్యక్షులు కేవీ రాఘవులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఎన్నికల అధికారిగా శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా ఎన్జీజీవో అధ్యక్షులు కెవి.రాఘవులు వ్యవహరించనున్నారని పేర్కొన్నారు. సహాయ ఎన్నికల అధికారిగా శ్యాంసుందర్, శ్రీనివాస్, గుంటూరు జిల్లా కార్యదర్శి ఎన్నికల పరిశీలకులుగా జగదీశ్వరరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వ్యవహరిస్తారని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు జిల్లాల్లోని ఆరు తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు వారి కార్యవర్గం తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కోటి సంతకాలతో కనువిప్పు కలగాలి

సమన్వయ కర్త కృపాలక్ష్మి

ప్రజాశక్తి- కార్వేటినగరం: కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా కోటి సంతకాల సేకరణకు విద్యార్థులు, తల్లిదండ్రులు స్వచ్ఛందగా తరలివచ్చరని గంగాధరనెల్లూరు నియోజకవర్గం సమన్వయ కర్త కళత్తూరు కృపాలక్ష్మి అన్నారు. మంగళవారం రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ఆధ్వర్యంలో పుత్తూరులోని పార్టీ కార్యాలయంలో కోటి సంతకాల సేకరణ కరపత్రాలను నియోజక వర్గం కేంద్రానికి తరలించేందుకు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా కృపాలక్ష్మి మాట్లాడుతూ విద్య, వైద్యం ప్రతి పేదవారికి అందుబాటులోకి తీసుకు రావాలన్న తపనతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి 17 మెడకల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, అందులో 5 కళాశాలలను 2023-24 సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసి 750 ఎంబీబీఎస్ సీట్లు వచ్చేలా చేసిన ఘనత జగనన్నకే దక్కిందని గుర్తు చేశారు. బాబు పాలనలో అసంపూర్తిగా ఉన్న మెడికల్ కళాశాలల నిర్మాణాలకు గ్రహణం పట్టిందన్నారు. మండలాల కన్వీనర్లు శేఖర్రాజు, పద్మనాభరెడ్డి, మణి, వెంకటరెడ్డి, జడ్పీటీసీలు సుకుమార్, ఆన్బుఆళగన్, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి చందురాజు పాల్గొన్నారు.

సమస్యలు వెంటనే పరిష్కరించాలి : ఎమ్మెల్యే

ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే థామస్

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని కురివికుప్పం గ్రామంలో మంగళశారం ప్రజాదర్బార్‌ను టిడిపి మండల అధ్యక్షులు మోహన్ మురళీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే థామస్ హాజరై ప్రజల సమస్యలపై అర్జీలను స్వీకరించారు. అనంతరం వారి సమస్యలను స్వయం విని అర్జీల ద్వారా వచ్చిన సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మాజీ మండల పార్టీ అధ్యక్షులు కామసాని లోకనాథరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

దయానందం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

మండలంలోని సిఆర్.కండ్రిగ హరిజన వాడలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త దయానందం గత వారం ఆకస్మిక మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే థామస్ మంగళవారం సిఆర్ కండ్రిగ గ్రామంలో దయానందం కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వం తరపున సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.

ఐరాల యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఐరాల మండల యూటీఎఫ్ కౌన్సిల్ సమావేశం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఐరాల మండల నూతన యూటీఎఫ్ శాఖ గౌరవ అధ్యక్షులుగా మోహన్, అధ్యక్షులుగా దేవరాజులు, అసోసియేట్ అధ్యక్షులుగా ప్రభాకర్, మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా రాధిక, ప్రధాన కార్యదర్శిగా అరుణ్‌కుమార్, కోశాధికారిగా జనార్ధన్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కార్యదర్శులుగా గుణసుందరి, నాగరాజు, ప్రదీప్, సుధాకర్, వెంకటముని, మాధవరెడ్డి, మురుగేషన్, రవి, డిస్టిక్ కౌన్సిలర్లుగా దేవరాజులు, అరుణ్ కుమార్, సోమశేఖర్ నాయుడు, ఏకాంబరం, రామకృష్ణయ్య, కేశవులు, లీలావతి, విజయలక్ష్మిలను ఎన్నుకోవడం జరిగింది. అలాగే అకడమీ సెల్ కన్వీనర్‌గా కుసుమ కుమారి, సభ్యులుగా లలిత కుమారి, భువనేశ్వరి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా సరోజమ్మ, సభ్యులుగా శివప్రసాద్, హేమ కుమార్, ఉమెన్స్ కమిటీ కన్వీనర్‌గా రోజారాణి, సభ్యులుగా సమత, హేమలత, సిపిఎస్ కమిటీ కన్వీనర్‌గా గాయత్రి, సభ్యులుగా మహాదేవి, మురళి యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్ష కార్యదర్శులు దేవరాజులు, అరుణ్ కుమార్

ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

ప్రజాశక్తి- తవణంపల్లి: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. మండల అభివృద్ధి దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో అన్నిశాఖల అధికారులు పాల్గొని మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై సమగ్రంగా చర్చించారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పట్నం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఎదురయ్యే సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని, న్యాయపరంగా, పారదర్శక పద్ధతిలో ప్రతి సమస్యకు పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఏపీఓ బాల మాట్లాడుతూ ఎన్ఆర్‌జీఎస్ ద్వారా పొలాల్లో చెట్లు పెంపకం, పనికి ఆహార పథకం ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపారు. ఎమ్మార్వో సుధాకర్ మాట్లాడుతూ గ్రామాల్లో రెవెన్యూశాఖకు సంబంధించిన పనులు సక్రమంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదనంగా ఆరోగ్యం, విద్య, వ్యవసాయం తదితర శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన పురోగతి, సమస్యల పరిష్కార చర్యలను సమావేశంలో వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి, తహశీల్దార్ సుధాకర్, ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అనసూయమ్మ , జడ్పీటిసి భారతి మదుకుమార్, అలాగే అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - రొంపిచర్ల: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో ప్రతినెలా నిర్వహించే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ గర్భిణులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన గర్భిణుకుల మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి పౌష్టిహాకారంపై అవగాహన కల్పించారు. ప్రతి గర్భిణి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేయించుకోవాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అమ్మాణ్ణి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

పలమనేరు రూరల్ (గంగవరం): గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ లహరి ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. గర్భవతులకు రక్త, సాధారణ పరీక్షలు నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసుకుని ప్రభుత్వం వారు సరఫరా చేసే పోషకాహార తీసుకోవాలని తెలియజేశారు.

సోమల: మండల కేంద్రమైన సోమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం పీఎంఎస్ఎంఎ కార్యక్రమంలో భాగంగా 48 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించి పౌష్టికాహారం తీసుకోవాలని సూచనలు అందజేశారు. క్రమం తప్పకుండా వైద్యులు అందజేసిన మందులు మాత్రలను వాడుకోవాలని ముఖ్యంగా పౌష్టికాహార లోపం లేకుండా ఆకుకూరలు కోడిగుడ్లు తప్పక తినాలని కోరారు.

వైద్యాధికారులు జయసింహ, ప్రదీప్ కుమార్ రెడ్డి, సూపర్వైజర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మహతి ఫౌండేషన్ వారి సహకారంతో గర్భిణులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి డాక్టర్ విజయ్ చందర్ మాట్లాడుతూ గర్భిణులు రక్తహీనత, పోషకాహార లోపం లేకుండా సరైన పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రతినెలా రక్తపరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రమాదకర లక్షణాలను ముందుగానే గుర్తించి చికిత్స పొందవచ్చని తెలిపారు. ఆఫీసర్ సావిత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సురక్షిత ప్రసవాలు జరిగేలా ప్రతి గర్భవతి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మహతి ఫౌండేషన్ ప్రతినిధి తిమ్మక్క, మాజీ ఫౌండేషన్ సహాయక మేనేజర్ శ్రీనివాసులు, డాక్టర్ శాలిని, అంగన్వాడీ సూపర్వైజర్లు రమ, నిర్మల, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లిలో..

కుప్పం, కాణిపాకం జాతీయ రహదార్లకు మహర్దశ: ఎంపి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు చొరవతో కుప్పం, కాణిపాకం జాతీయ రహదార్లకు మహర్దశ రానున్నది. కుప్పం-హోసూర్, బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ హైవే, కాణిపాకం టెంపుల్ లింక్ రోడ్ 140లకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఎంపీ ఎన్‌హెచ్ఏఐ కనెక్టివిటీ అంశాన్ని లిఖిత పూర్వకంగా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు. స్పందించిన భారత ప్రభుత్వం రహదారుల అనుసంధానానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. న్యూఢిల్లీ పార్లమెంటు శీతాకాల సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు జాతీయ రహదారుల అనుసంధానంపై స్పందించారు. ఆంధ్రప్రదేశ్, చిత్తూరు పార్లమెంటు అభివృద్ధికి ఎన్డీఏ సర్కార్ అందిస్తున్న తోడ్పాటు ఎనలేనిదని కొనియాడారు. అంతేకాకుండా రహదారుల అనుసంధానానికి సంబంధించి మరిన్ని వివరాలు మీడియాకు ఎంపి వెల్లడించారు. భారతదేశంలోని జాతీయ రహదారులను మెరుగుపరచడం, అనుసంధానం చేయడం ద్వారా రవాణా సౌకర్యాలను, వివిధ ప్రాంతాల మధ్య కనెక్టివిటీని పెంచడం, వాణిజ్యం, పర్యాటకాన్ని ప్రోత్సహించడం, ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచేందుకు దోహద పడుతుందని ఆయన తెలిపారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించ వద్దు: సిఐ

ప్రజాశక్తి- పూతలపట్టు: గత కొన్ని సంవత్సరాలుగా పూతలపట్టు మండల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వారపు సంతలోని ట్రాఫిక్ సమస్యలపై ఎట్టికేలకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ గోపి స్పందించారు. మంగళవారం తన సిబ్బందితో కలిసి వారపు సంతను పరిశీలించారు. రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ కు అంతరాయం కలిగించేలా ఏర్పాటుచేసిన దుకాణదారులను తీవ్రంగా హెచ్చరించారు. గతంలో ఎన్నడు లేనివిధంగా పోలీసు సిబ్బందిని సంతలో పహారా పెట్టారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. వచ్చేవారం నుంచి మరింత పకడ్బందీగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

9 మందికి జరిమానా

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ నిర్వహించిన వాహన తనిఖీల సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 9 మంది వ్యక్తులు పట్టుబడ్డారు. వీరిని మంగళవారం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి కుమారి ఉమాదేవి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.90,000 జరిమానా విధించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాటిని తప్పనిసరిగా పాటించకపోతే భారీ జరిమానాలు తప్పవని, మద్యం తాగి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ఇది వాహనదారుల ప్రాణాలకు మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ హెచ్చరించారు.

సుకన్య సమృద్ధి ఖాతాకు విరాళం

ప్రజాశక్తి- విజయపురం (నగరి): పదేళ్ల లోపు ఆడపిల్లల భవిష్యత్తుకు తపాలా శాఖ ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజక ఖాతాల ప్రారంభానికి రిటైర్డ్ పోస్టుమాస్టర్ గీత భర్త రిటైర్డ్ వీఆర్వో రాఘవన్ రూ. 5వేలను విరాళంగా అందజేశారు. ఆయన నగదును తపాలా సిబ్బంది కిషోర్, శ్రీనివాసులు, షర్మిల, పెరుమాళ్‌లకు అందజేశారు. పుత్తూరు తపాలా ఇన్‌స్పెక్టర్ సతీష్ మాట్లాడుతూ బేటీ పడావ్ బేటీ బచావ్ నినాదంలో భాగంగా పేదింటి ఆడపిల్లల భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించడానికి సుకన్య సమృద్ధి ఖాతాల ప్రారంభానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు ఖాతాల ప్రారంభానికి సాయం అందివ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి- పెద్దపంజాణి: మండలంలోని లింగాపురం పంచాయతీ గ్రామ సచివాలయ ఆవరణంలో ఈనెల 10వ తేదీ బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లింగాపురం పంచాయితీ సర్పంచ్ వి.రుద్ర మూర్తి నాయుడు తెలిపారు. రమాదేవి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి తిరుపతి వారిచే ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నారని ఈ శిబిరంలో ఎముకలు, కీళ్ల నెఫ్రాలజీ, న్యూరో సర్జరీ, యూరాలజీ, ఈఎన్టీ, జనరల్ సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, విభాగాలకు సంబంధించిన వైద్యులు హాజరవుతారని అలాగే కిడ్నీ సంబంధిత బాధితులకు తిరుపతి ఆసుపత్రిలో ఉచితంగా డయాలసిస్ కూడా చేస్తారని తెలిపారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్యులు అందుబాటులో ఉంటారని మండలంలోని ప్రజలు ఈ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అర్హులకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉజ్వల గ్యాస్ కనెక్షన్లపై మంగళవారం వీవో స్వయం సహాయక సంఘాల లీడర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో మనోహర్ గౌడ్, ఏపీఎం ఫరీద్ మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ ఉజ్వల గ్యాస్ కనెక్షన్లకు అర్హులను గుర్తించుటలో అనుసరించాల్సిన నియమాలను వివరించారు. వీఆర్వోల సహాయంతో అర్హులైన వారి నుండి అవసరమైన పత్రాలను సేకరించాలని సూచించారు. అర్హులైన వారికి గ్యాస్ కనెక్షన్‌తోపాటు రూ.4వేలు విలువైన గ్యాస్ స్టవ్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వీవో లీడర్లు, డ్వాక్రా సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

ప్రజాశక్తి- వి కోట: పాఠశాలస్థాయిలో విద్యార్థులకు వ్యవసాయం, భూసార పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జిల్లా వనరుల కేంద్రం చిత్తూరు, వ్యవసాయశాఖ వీకోట వారు సమన్వయంతో పాఠశాల విద్యార్థినులతో హెడ్మాస్టర్ టీచర్ల ఆధ్వర్యంలో భూసార పరీక్షల ఆవశ్యకత, భూసార ప్రాధాన్యత అంశాలను పిల్లలకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మొక్కలకు ప్రధాన మూలకాలు ఆవశ్యకత నత్రజని భాస్వరం పొటాషియం సూక్ష్మ పోషకాలు వాటి లభ్యత వివరాలు అది లోపిస్తే నివారణ చర్యలు, భూ సంరక్షణ ఆవశ్యకత విద్యార్థినులకు మండల వ్యవసాయ అధికారి అప్పోజి వివరించారు. డి.ఆర్.సి ఏవో మాధవి మాట్లాడుతూ మట్టి నమూనాలు సేకరణ విధానం ఏ స్థాయిలో లవణ సాంద్రత, కర్బన శాతం ఉంటే నేల ఆరోగ్యం బాగుంటుందని పిల్లలు తమ తల్లిదండ్రులకు తెలియజేయవలసిందిగా సూచించారు. అదేవిధంగా భూసారాన్ని జీలుగా, జనము వంటి పచ్చిరొట్టె ఎరువులు వేసి సాధారణ స్థితికి తీసుకురావాలని తెలిపారు. రాబోయే వ్యవసాయంలో సేంద్రియ పద్ధతిలో సాగుచేయడం తద్వారా మానవాళి ఆరోగ్యానికి భూ ఆరోగ్యానికి మంచిదని తెలియజేశారు.